

2లో

**మృదుల మోహన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన నాయకులు**

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మే : 02 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 101

# నేను కాదు మనం.. !

- మనమంతా జగనన్న శిష్యులమే....!!
- మనలను విడదీసే సత్తా ఏ ఒక్కరికి లేదు... కూటమి న్యాయకత్వానికే చేతకాలేదు...
- మీ రుణం తీర్చుకుంటా.. ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్,ఎర్రగొండపాలెం(మే 1): ఎర్రగొండపాలెం నియోజకవర్గం మరో పులివెందుల. నన్ను మీ నుండి దూరం చేసే పరిస్థితి ఏనాడు ఎవరికి రాదు, రానివ్వను అంటూ నేను కాదు మనం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.ఆయన పుట్టినరోజు వేడుకలు నియోజకవర్గంలో ఎప్పుడు ఎక్కడ లేని విధంగా స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఫ్లెక్సీలు మొదలు ర్యాలీల వరకు స్వచ్ఛందంగా మరో పులివెందుల వలె పేరుగాంచినఎర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన తన నివాస గృహం నుండి ప్రారంభమైన ర్యాలీ వైయస్సార్ సెంటర్లో నిలిచింది. వైయస్సార్ సెంటర్ లో దివంగత వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పించి అనంతరం ఆయన పాదయాత్ర చేపట్టారు. వేలాదిమంది కార్యకర్తలు వెంట నడవగ వైయస్సార్ విగ్రహం నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. కేవలం ఒక కిలోమీటర్ దూరం కి రెండు గంటల సమయం పట్టిందంటే ఏ స్థాయిలో కార్యకర్తలు హాజరయ్యారో అర్థం చేసుకోవచ్చు.

అనంతరం ఆయన మాట్లాడుతూ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజల రుణానుబంధాన్ని తీర్చుకోవాలంటే తాను మరోజన్మ ఎత్తాలని అన్నారు. తాను ఏనాడు వారికి మేలు చేకూర్చలేదని, ప్రతి పక్షంలో ఉన్నానని కానీ నియోజకవర్గ ప్రజలు చూపుతున్న ప్రేమ అభిమానాలు తాను ఏనాడు మరువనన్నారు. తన 46 ఏళ్ల జీవితంలో ఏనాడు పుట్టినరోజు వేడుకలు జరుపుకోలేదని, కేవలం నియోజకవర్గ ప్రజల కోసమే వేడుకలకు హాజరయ్యానన్నారు. అందుకు కారణం ఒకటే అని తనకురాజకీయ బిక్ష పెట్టిన జగనన్న ఒకవైపు ఉంటే నియోజకవర్గంలోని ప్రజల ప్రేమాభిమానాలు మరోవైపు ఉన్నాయన్నారు. నియోజకవర్గ ప్రజలను నియోజకవర్గాన్ని తాను ఏనాడు మరువనని వారి సొంత కుటుంబ సభ్యులు వలె ఆదరించిన ప్రజలకు భవిష్యత్తులో వారి రుణాన్ని తీర్చుకుంటానన్నారు.ప్రస్తుతం మనం ప్రతిపక్షంలో ఉన్నామని,కానీ గడిచిన సంవత్సర కాలంలో నియోజకవర్గంలో జరుగుతున్న స్థితిగతులను పరిశీలించాలన్నారు. నన్ను ఆదరించిన కారణంగానే మీపై కేసులు నమోదు చేశారని, ప్రతి ఒక్కటి తనకు తెలుసని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో మనము రెడ్బుక్ అమలు చేయడం లేదంటూ నే మనం గుడ్ బుక్ ఏర్పాటు చేశామని 8లో





## రహదారుల బాగుకోసం నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ముత్తుముల






అగ్నిన్యూస్,గిద్దలూరు(మే1):

రహదారుల బాగుకోసం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి నాబార్డ్ నిధుల నుండి 2.70 కోట్లు మంజూరు చేయించారు. గిద్దలూరు నగర పంచాయతీ నుంచి పాములపల్లెకు వెళ్లు పంచాయతీరాజ్ రహదారి గత అయిదేళ్లుగా మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో రహదారి పూర్తిగా దెబ్బతిని అత్యధిక శాతం రాళ్లు బయటికి తేలాయి. దీంతో గ్రామస్థులు ద్విచక్ర వాహనంపై వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు.పాములపల్లె గ్రామానికి బాడుగకు ఆటో యజమానులు వెళ్లేందుకు నిరాకరించిన పరిస్థితులు ఏర్పడ్డాయి. రాళ్లు తేలిన రహదారి తో ఇబ్బందులు పడుతున్న గ్రామస్థుల కష్టాలను గమనించిన ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి రహదారి మెరుగుకు రూ.1.80కోట్ల నాబార్డ్ నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించారు. అలాగే కంభం మండలం చిన్నకంభం నుంచి బేస్తవారిపేట గ్రామంలోని జాతీయ రహదారి వరకు దెబ్బతిన్న రహదారి మెరుగుకు రూ.90లక్షల నిధులు మంజూరు చేయించారు.

## పట్టణం లో ఉరుములు... మెరుపులతో కూడి వర్షం



అగ్నిన్యూస్,మార్కాపురం(మే1): పట్టణంలో గురువారం ఉరుములు, మెరుపులతో కూడి వర్షం పండటంతో పట్టణంలోని జవహర్ నగర్ లో ఓ ఇంటి పై పిడుగు పడింది. రిటైర్డ్ టీచర్ బొచ్చు వెంకటేశ్వర్ రెడ్డి ఇంటి పై పిడుగు పడటంతో విద్యుత్ మీటర్, వైర్లు, టీవీ, ఫ్యాను లు పూర్తిగా కాలిపోయాయి.ఆ సమయంలో వారు ఇంట్లో లోపల ఉండటంతో ప్రాణాపాయం తప్పింది.

2లో

## మృదుల మోహన్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించిన నాయకులు

మొదటి పేజీ తరువాయి



అగ్ని న్యూస్, మార్కాపురం (మే 1): పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో నూతనంగా నిర్మించిన మృదుల మోహన్ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను పలువురు రాజకీయ నాయకులు గురువారం ప్రారంభించారు. మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, కనిగిరి శాసన సభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, మాజీ శాసన సభ్యులు జంకె వెంకటరెడ్డి, టీడీపీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు,జనసేన మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్,టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం, బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పి వి కృష్ణారావు, సీపీఐ నాయకులు అందే నాసరయ్య, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీరామ్ సింగ్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు, నాయకులు నరసింహారావు, శ్రీనివాసులు, రవీంద్ర, వెంకట రమణ, మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మోసాలు, నేరాల పట్ల ప్రజలకు అవగాహన



అగ్నిన్యూస్,మార్కాపురం(మే1): స్థానిక కొండేపల్లి రోడ్డులో మార్కాపురం పట్టణ ఎస్ఐ సైదు బాబు, బెట్టింగ్ యాప్స్, గంజాయి, బెల్ట్ షాపులు, సైబర్ క్రైమ్ నూతన ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు అవలంబిస్తున్న విధానాలపై గురించి చర్చించారు. ఎవరైనా ఫోన్ చేసి మీకు లాటరీ తగిలిందని గాని మీరు డబ్బులు గెలుచుకున్నారని కానీ చెబితే నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

## పట్టణం లో ఉరుములు... మెరుపులతో కూడి వర్షం

మొదటి పేజీ తరువాయి

అదే విధంగా ఆ ఇంటి పక్కనే ఉన్న మరో పది ఇళ్లల్లో విద్యుత్ వైరింగ్, ఫ్యాన్లు కాలిపోయి ఆస్తి నష్టం సంభవించింది. పిడుగు పాటుకు 10 వేలకు పైగా ఆస్తినష్టం సంభవించిందని బాధితుడు తెలిపారు.

## పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ సెక్రటరీ కృష్ణ బాబు



అగ్ని న్యూస్,ఒంగోలు (మే 1): జిల్లా లోని నాగులుప్పలపాడు మండలం కొత్తకోటలో పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ, జోనల్ ఇంచార్జి సీనియర్ ఐఏఎస్ అధికారి ఎం.టీ. కష్ణబాబు, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, స్థానిక ఎమ్మెల్యే బి. ఎన్. విజయ్ కుమార్,ఇతర అధికారులు పాల్గొన్నారు.కృష్ణ బాబు పెన్షన్ లబ్ధిదారులకు స్వయంగా నగదు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ప్రజలతో జోనల్ ఇంచార్జ్ మాట్లాడారు.ఎన్ డిసి సర్వే, సంచార వైద్య వాహనం, స్థానిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ స్థితిగతులు, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు.






## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి



అగ్నిన్యూస్,గిద్దలూరు (మే1): గిద్దలూరు సమీపములో జాతీయ రహదారిపై ప్రైవేట్ అంబులెన్స్ ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటన గురువారం జరిగింది. ఘటనలో రాచర్ల మండలం సత్యవోలు గ్రామానికి చెందిన యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. గిద్దలూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నంద్యాలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు.

## సంగం డైరీని ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణ కిషోర్ రెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు (మే 1): గిద్దలూరు పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ ఎదురుగా ఏ ఏం న్యూస్ రిపోర్టర్ షేక్ ఖాసీం వలి నూతనంగా ఏర్పాటు చేసిన సంగండైరీని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు, కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సంగం డైరీ మంచి లాభాలతో ముందుకు సాగాలని శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, తదితరులు పాల్గోన్నారు.

## కూలిన భారీ వేప వృక్షం



అగ్ని న్యూస్,గిద్దలూరు (మే 1): గిద్దలూరు పట్టణములోని కాలేజీ సమీపంలో రోడ్డు ప్రక్కన భారీ వేపచెట్టు ఈదురు గాలులకు రోడ్డుకు అడ్డంగా పడింది.దీని ప్రభావంతో గిద్దలూరు మరియు పోరుమామిళ్ల కు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.



## కార్మికుల హక్కులు సమాజ పురోగతికి బలం

**- ఎమ్మెల్యే ముత్తుముల**

అగ్ని న్యూస్,గిద్దలూరు (మే 1): మే 1 అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా గౌరవ శాసన సభ్యులు ముత్తువల అశోక్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల అంకితభావాన్ని, త్యాగాలను స్మరించుకునే రోజు అని, సమాజ నిర్మాణంలో కార్మికులు నిరంతరం తమ శ్రమతో విశేష పాత్ర పోషిస్తున్నారని, వారి కృషి వల్లే మనం అభివృద్ధి చెందగలుగుతున్నామని కొనియాడారు.కార్మికులు అంటే కేవలం శారీరకంగా పని చేసే వారు మాత్రమే కాదని,వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు, నిర్మాణ రంగం నుంచి సేవా రంగం వరకు ప్రతి కార్మికుడు దేశ ఆర్థిక శక్తికి మూలస్తంభం అని, మన కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని ఎంతోప్రాధాన్యతగా భావిస్తోందని, ఉద్యోగ భద్రత, సరైన జీతాలు, సామాజిక భద్రత వంటి అంశాల్లో పలు కార్యక్రమాలు అమలులో ఉన్నాయని, గిద్దలూరు నియోజకవర్గంలోనూ కార్మికులకు మద్దతుగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశారు.ఈ సందర్భంగా, ప్రతి కార్మికుడికి వందనాలు తెలియజేస్తూ, మేం మీతో ఉన్నాం, మీ హక్కుల కోసం ఎల్లప్పుడూ పోరాడతాం. కార్మికుల సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యం అని తెలియజేశారు.

## ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల



అగ్ని న్యూస్,మార్కాపురం (మే 1): ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి గురువారం పట్టణంలోని వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మొదటిగా పట్టణంలోని 31, 32 వ వార్డుల్లో రాజ్యలక్ష్మి కాలనీలో సామాజిక భద్రత పెన్షన్లను ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్లే సామాజిక భద్రత పెన్షన్లు ఒకటవ తేదీ మధ్యాహ్నం లోపే పంపిణీ చేస్తున్నామని అది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ బాబు నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. తరువాత ఆది గురు శ్రీ శంకరాచార్యుల వారి జయంతి సందర్భంగా మార్కాపురం పట్టణంలోని మార్కండేయ స్వామి ఆవరణలో ఉన్న శ్రీ జగద్గురు శంకరాచార్య వారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మార్కాపురం పట్టణంలోని పవర్ ఆఫీస్ లో విద్యుత్ ఉద్యోగులు నిర్వహించిన మేడే ఉత్సవాలలో పాల్గొన్నారు. అనంతరం కంభం బస్టాండ్ వద్ద డ్రైనేజీ పూడిక తీత పనులను ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## కార్మిక హక్కులను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

### – ఏఐటియుసి నేత అందే

అగ్ని న్యూస్,మార్కాపురం (మే1): అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పట్టణంలో గురు వారం మే 'డే' వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర నాయకులు అందే నాసరయ్య, జిల్లా కార్యదర్శి ఎస్ కె కాశిం ల ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రాంతాల్లో కార్మిక జెండా లను ఆవిష్కరించడం జరిగింది. స్థానిక పూల సుబ్బయ్య కాలనీ, పాత బస్టాండ్, ఆర్టీసీ బస్టాండ్, ఎల్ఐసి ఆఫీస్ ఏరియా, బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఏరియా, పాత కూరగాయల మార్కెట్ సెంటర్, ఆర్టిసి డిపో, మున్సిపల్ శానిటేషన్ వర్కర్స్,మార్బుల్ టైల్స్ అండ్ వర్కర్స్ తదితర ఏరియాలలో కార్మిక జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అందే మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా కార్మికులు తమ హక్కుల కోసం జరిపిన పోరాటంలో భాగంగా చికాగో నగరంలో రక్తాన్ని చిందించి రోజుకు 8 గంటల పనిదినాన్ని సాధించుకున్న సందర్భంగా మే 'డే' ను పండుగగా చేసుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆయన గుర్తు చేశారు. కార్మికులు ఎంతో కష్టపడి సాధించుకున్న హక్కులను కాలరాసే విధంగా నేడు బిజెపి పాలకవర్గం కుట్ర పన్నుతుందని విమర్శించారు. అందులో భాగంగానే కార్మిక చట్టాల్లో అనేక మార్పులు తీసుకొస్తూ కార్మికులకు తీవ్ర నష్టాన్ని తెచ్చే విధంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. నేడు తిరిగి కార్మిక హక్కుల పరిరక్షణ కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తు చేశారు.మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక, రైతు,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు.మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పోరేట్ కంపెనీలకు ధారాదత్తం చేస్తూ, మరోవైపు పేదలపై విపరీతమైన పన్నుల భారాన్ని మోపుతుందని విమర్శించారు. మరోవైపు లాభాలతో నడుస్తున్న ఎల్ఐసి, ఎయిర్ ఇండియా, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్, ఉక్కు పరిశ్రమ, పోర్టులు, అలాగే 16 లక్షల మంది కార్మికులు కలిగి దేశ ప్రజలకు విశిష్టమైన సేవలు అందిస్తున్న రైల్వే తదితర ప్రభుత్వ రంగ సంస్థలను నష్టాల బూచి చూపుతూ ఆదాని,అంబానీ లకు కారు చౌకగా అప్పజెప్పేందుకు తహతహలాడుతుందని నాసరయ్య విమర్శించారు.జిల్లా ఏఐటీయూసీ సెక్రెటరీ ఎస్ కె .కాసింమాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా మోడీ హయాంలో కార్మిక రంగంతీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు పెద్ద ఎత్తున రాజీలేని పోరాటాలను చేపట్టాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ సిపిఐ కార్యదర్శి చిత్తారి పెద్దన్న, పార్టీ నాయకులు ఎం. వెంకయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వై.వెంకట రెడ్డి, పండ్ల వ్యాపారుల అసోసియేషన్ నాయకులు రంగస్వామి, లాయర్ కడియం రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం



## పాఠశాల పారిశుధ్య వంట కార్మికుల సేవలు మరువలేనివి

### – యంఇఓలు ఆంజనేయులు, మల్లూ నాయక్

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే1): జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్మికుల దినోత్సవం కార్యక్రమానికి యంఇఓలు ముఖ్య అతిధులుగా హాజరై పారిశుధ్య వంట కార్మికులను అభినందించి వారికి యాప్రాన్ స్వీట్స్ ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.యంఇఓ ఆంజనేయులు మాట్లాడుతూ పాఠశాల వ్యవస్థలో మధ్యాహ్న భోజన పథకం,పచ్చదనం – పరిశుభ్రత, పాఠశాల రక్షణ వ్యవస్థలో పనిచేస్తున్న కార్మికుల సేవలు వెలకట్ట లేనివనీ ప్రతీ ఒక్కరూ వారి పట్ల గౌరవ భావంతో వుండాలన్నారు.వంటలక్కలందరూ ఎంతో పరిశుభ్రంగా పిల్లలందరినీ తమ స్వంత పిల్లలుగా రుచికరమైన భోజనం వడ్డిస్తూ పాఠశాలలో ప్రధాన భూమిక పోషించటం అభినందనీయమన్నారు.వంటలక్కల సేవలను దృష్టిలో వుంచుకుని వారికి స్వీట్లు పంచి పరిశుభ్రత కొరకు ఆప్రాన్స్ బహూకరించారు. పాఠశాలల రక్షణలో నైట్ వాచ్ మెన్ లు , పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో ఆయాలు చక్కని భూమిక పోషిస్తున్నారని, మొక్కలు పెంచటం, తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రం చేయటం తో పాఠశాలలో ఆరోగ్యకర వాతావరణం కల్పిస్తున్నారని, వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులే కాకుండా వంటలక్కలు , శానిటరీ ఆయాలు , నైట్ వాచ్ మెన్ లు , తల్లిదండ్రులు పాఠశాలను తమ స్వంతదిగా భావిస్తే పాఠశాలలు చక్కని అభివృద్ధి తో ప్రగతిపథంలో నడుస్తాయన్నారు.మరో యంఇఓ మల్లు నాయక్ కార్మికులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రతీ ఒక్కరూ తమకు నిర్దేశించిన పనులు వాయిదా వేయకుండా పూర్తి చేయాల్సివుంటుందని గుర్తుచేశారు.ప్రతీ ఒక్కరూ పాఠశాలను తమదిగా భావించి అంకితభావంతో పనిచేసి మంచి ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గన్న వంటలక్కలు , ఆయాలకు వివిధ రకాల ఆటల పోటులు నిర్వహించి గెలిచిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో యంఇఓలతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిచ్చారావు, యంపిపియస్ ప్రధానోపాధ్యాయులు వై వి సుబ్బారావు,ఉపాధ్యాయులు మురళీ, చెన్నయ, సీఆర్పీ దుర్గా రావు మొదలైన వారు పాల్గొనివారి సేవలను కొనియాడారు.

## కార్మికుల సంక్షేమమే సీఎం చంద్రబాబు లక్ష్యం



అగ్నిన్యూస్,గిద్దలూరు(మే1):గిద్దలూరు పట్టణంలోని కుమ్మరాంకట్ట సమీపంలో మెకానిక్ వర్కర్స్ యూనియన్, గిద్దలూరు నగర పంచాయతీ ప్రాంగణంలో నగర పంచాయతీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకల్లో ముఖ్య అతిథిగా గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని కార్మికులు, కర్షకులు, శ్రామికులు తమ శ్రమను ధారపోస్తూ దేశ, రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు గా పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. ఉత్పత్తి, సేవారంగాలను బలోపేతం చేసే దిశగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం. తిరిగి కార్మికుల, పేదల జీవితాల్లో వెలుగు నింపుతుంది. మేడే సందర్భంగా కార్మిక, శ్రామిక,కర్షక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, కమిషనర్ శ్రీనివాసులు, సీఐటీయూ నాయకులు అవులయ్య, పట్టణ కౌన్సిలర్లు, , నాయకులు, కార్మిక సంఘ నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు నేటి నుండే దరఖాస్తులు చేసుకోవాలి

– ఎంఈఓ శ్రీనివాసులు

అగ్నిన్యూస్,పెద్దారవీడు(మే1): విద్యా హక్కు చట్టం 12 (1) సి ప్రకారం ప్రైవేటు పాఠశాలల్లోని 1వ తరగతి నందు 25% సీట్లు పేదలు ఉచితంగా అడ్మిషన్లు పొందడానికి కేటాయించబడ్డాయని ఉచిత ప్రవేశాలకు షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగలు, బలహీన వర్గాలు, దివ్యాంగులు, మైనారిటీలు, అనాథ పిల్లలు, ఓసి అల్పాదాయ వర్గాల వారు అర్హులనీ ఎంఈఓ ప్రగడ శ్రీనివాసులు తెలిపారు. పెద్దారవీడు మండలంలో గల ఏకైక ప్రైవేటు పాఠశాల సిద్ధార్థ ప్రైమరీ స్కూల్, (కుంట) తోక పల్లి నందు 1 వ తరగతిలో ఉచిత ప్రదేశాలు పొందేందుకు పాఠశాలకు 3 కిలోమీటర్ల పరిధిలో ఉన్న గ్రామాల నుండి అర్హత గల విద్యార్థులు దరఖాస్తు చేసుకొన వచ్చును.అర్హులైన 5 సంవత్సరాలు నిండిన బాల బాలికలు తేది 2.05.2025 నుండి 15.05.2025 వరకు సిఎస్ఈ.ఏపి.జిఓవి.ఐఎన్ వెబ్సైట్ నందు ఆన్లైన్లో సచివాలయం మీసేవ ఇంటర్నెట్ సెంటర్స్ నందు దరఖాస్తు చేసుకొనవచ్చును. దరఖాస్తు చేయడానికి ఆధార్ కార్డు ఓటర్ ఐడి లేదా రేషన్ కార్డు తో పాటు పాస్పోర్ట్ సైజ్ ఫోటో అవసరమవుతుందనీ కావున మండలంలో గల అర్హులైన తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ఎంఈఓ ప్రగడ శ్రీనివాసులు కోరారు.

# పోరాటాల స్ఫూర్తి ఎర్రజెండా – సిఐటియు



అగ్నిన్యూస్,మార్కాపురం(మే1): పట్టణంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా పాల్గొన్న సీఐటీయూ జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య మాట్లాడారు. వారు మాట్లాడుతూ ఎనిమిది గంటల పనివిధానం పిఎఫ్ ఈఎస్ఐ సమ్మె హక్కు పని భద్రత తదితర చట్టాలు మేడే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పోరాడి సాధించుకోవడం జరిగిందన్నారు. కానీ ప్రస్తుత పాలక ప్రభుత్వాలు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్పొరేట్లు యజమానులకు అనుకూలంగా చట్టాలను మార్పులు జరుగుతున్నాయి అన్నారు. 8 గంటల పని దినాన్ని మార్చేందుకు పెద్ద ఎత్తున దేశంలో కుట్రలు జరుగుతున్నాయి అన్నారు.దేశంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో రెగ్యులర్ ఉద్యోగాలను భర్తీ చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులతో నింపడం జరుగుతుందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయకుండా ప్రభుత్వాలే శ్రమ దోపిడీకి పాల్పడుతున్నాయని అన్నారు.అనేక సందర్భాల్లో సుప్రీం కోర్టులు సైతం కాంట్రాక్ట్ కార్మికులకు కనీస 26,000 ఉండాలని తీర్పులు ఇచ్చినప్పటికీ పెడచెవిన పెట్టడం జరుగుతుందన్నారు. మహిళలకు పెద్దపీట వేస్తున్నామని, మహిళలను గౌరవిస్తున్నామని చెప్తున్నా ప్రస్తుత భారత పాలక ప్రభుత్వాలు స్కీం వర్కర్ల పేరుతో పెద్ద సంఖ్యలో మహిళలని కాంట్రాక్ట్ కార్మికులుగా, గౌరవ వేతనం పొందే కార్మికులుగా అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం తదితర రంగాలలో నియమించి ఎక్కడ కనీస వేతనం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మే డే స్ఫూర్తితో కార్మికులంతా ఐక్యమై పోరాటాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.ఈ మేడే వేడుకలలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు జి శ్రీనివాసులు, కె. నాయక్, సివిల్ సప్లై ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు జి సుబ్బారెడ్డి, దోర్నాల బస్టాండ్ కంభం సుంకేసుల సెంటర్స్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే భాష, సాంబశివ, రామయ్య, ప్రైవేట్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ నాయకులు అన్నా రాము, శివ, మెడికల్ రిప్రజెంటీటివ్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు వై కొండయ్య, పోస్టల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జి చెన్నకేశవులు మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు గొట్టం హరికృష్ణ ,ఆరేపల్లి రమణ, జిల్లా ప్రభుత్వ వైద్యశాల సానిటరీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు,రూబేను మెడికల్ అండ్ హెల్త్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుబ్రమణ్యం, ఫ్లవర్ మార్కెట్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ కాజా , షేక్ బుజ్జి,షేక్ బడేసా, స్ట్రీట్ వండర్స్ యూనియన్ నాయకులు షేక్ నన్నేసా, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు షేక్ కరీముల్లా తదితర 14 కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ అధ్యక్షులు కే సుబ్బరాయుడు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవాజి రాజు, రజక కార్మిక సంఘం జిల్లా నాయకులు పొదిలి మల్లికార్జున, సిఐటియు టౌన్ నాయకులు షేక్ నన్నేసా, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు గుంటూరు కొండయ్య, ఏనుగుల సురేష్ కుమార్ తదితరులు మేడే కార్యక్రమాలకు నాయకత్వం వహించారు.

# ప్రశాంతంగా డిగ్రీ రెండవ సెమిస్టర్ పరీక్షలు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే1): స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కాలేజీనందు గురువారం ఆంధ్ర కేసరి యూనివర్సిటీ, ఒంగోలు వారి డిగ్రీ రెండవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. వేసవి కాలం దృష్టిలో ఉంచుకోని విద్యార్థులకు త్రాగునీరు సదుపాయం కల్పించారు. తెలుగు పరీక్షకు మొత్తం విద్యార్థిని, విద్యార్థులు 257మందికి గాను, 245 మంది హాజరైయారని, 12 మంది గైర్హాజరయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. శ్రీధర్ నాయుడు, ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిశీలన అధికారి గొట్టిముక్కుల నాసరయ్య తెలిపారు.

# గ్రంధాలయాలు విజ్ఞాన బండాగారాలు



అగ్నిన్యూస్,త్రిపురాంతకం(మే1): శాఖా గ్రంధాలయంలో పౌర గ్రంధాలయ శాఖా, ఆంధ్రప్రదేశ్ వారి అధీనంలో గల అన్ని గ్రంధాలయాలలో పాఠశాల విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం గ్రంథపాలకులు జి.రామాంజి నాయక్ ఆధ్వర్యంలో మూడవ రోజు విద్యార్థులకు కథలు చదివించడం, ఆటలు ఆడిపించటం నేర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీయాలని, గ్రంధాలయంలో పుస్తకాలు చదవటం వల్లన జ్ఞానం,ఆలోచన శక్తి పెంపొందించుకోవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాహితివేత్త గొట్టిముక్కుల నాసరయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేసిన తెదేపా నాయకులు



అగ్నిన్యూస్,పెద్దారవీడు(మే1):మండలంలోని తంగిరాల పల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద క్రొత్తగా మంజూరైన వితంతుపింఛన్ లింగాల సంతోషమ్మ కు వృద్ధాప్య వికలాంగ పెన్షన్లు పంపిణీ చేయడం జరిగినది. గ్రామస్థాయి తెలుగుదేశం నాయకులతో ఇంటింటికి వెళ్లి డబ్బులు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ లింగాల అబ్రహం, గ్రామ వార్డు వెల్ఫేర్ అసిస్టెంట్ రాజశేఖర్, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

RK అగ్నిన్యూస్ The Power Of Truth


## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మే1): యర్రగొండపాలెంలో సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గురువారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సీపీఐ కార్యాలయం ముందు ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మాజీ నాయకులు పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. అనేకమంది అమరవీరుల ప్రాణాల బలిదానం పనిగంటలు సాధించుకున్న దినం మే డే అని అన్నారు. అంత కష్టపడి సాధించుకున్న కార్మిక హక్కులను నేడు బిజెపి హరిస్తుందని అన్నారు. పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికుల తో 16 నుంచి 18 గంటల పాటు శ్రమ చేయిస్తూ కార్మికుని శ్రమను నిలువుదోపిడీ చేస్తూ పని దగ్గర కనీస సౌకర్యాలు కూడా లేకుండా పని చేయించుకునే వారని దానికి వ్యతిరేకంగా జరిగిన పోరాట ఫలితంగా మే డే అని అన్నారు.ప్రపంచ కార్మికుల ఐక్యత కోసం ప్రతి ఒక్కరు ఐక్యతతో ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.కార్మిక, కర్షక, వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, ఏఐటీయూసీ నాయకులు ఆవుల యోగయ్య, ఎస్కే పీరా, అన్వర్ భాష,పాల్గొన్నారు.

## ఇది చెరువు కాదు సుమా..!



అగ్నిన్యూస్,గిద్దలూరు(మే1):గిద్దలూరు నగర పంచాయతీ లో గురువారం ఒక మోస్తారు వర్షం కురిసింది.చిన్నపాటి వర్షానికి రోడ్లపై వర్షపు నీరు చేరింది.డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన నీరు ఎలా వెళ్లాలో అర్థం కాక నీరంత రోడ్లపై చేరింది.భవనాలు నిర్మించే సమయంలో ఇష్టారాజ్యంగా డ్రైనేజీ కాలువలు ఆక్రమించుకొని నిర్మాణాలు చేపట్టడం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు,సచివాలయ ప్రణాళిక విభాగం అధికారులు చూసి చూడనట్లుగా ప్రేక్షక పాత్ర వహిస్తుంటారు. నిర్లక్ష్యం వలన సామాన్య ప్రజలు తీవ్రమని ఇబ్బందులు గురవుతున్నారు.ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచి ఇష్టారాజ్యంగా అక్రమాలు డ్రైనేజీ కాలువలు ఆక్రమించుకొని కట్టకుండా ముందస్తుగానే తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు .

## నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తాం



– బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నారు రామేశ్వర్ రెడ్డి

అగ్నిన్యూస్,పుల్లలచెరువు(మే1):మండలంలోని నీటి సమస్య పరిష్కారం కోసం బీజేపీ కృషి చేస్తుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నారు రామేశ్వర్ రెడ్డి తెలిపారు. మండల నూతన తహసిల్దార్ కె. వెంకటేశ్వరరావు ను భారతీయ జనతా పార్టీ పుల్లలచెరువు మండల అధ్యక్షుడు నారు రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం అమరావతి రాజధాని పునః ప్రారంభ పనులను ప్రారంభించడానికి అమరావతికి వస్తున్న దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనలో భాగంగా ప్రభుత్వం నుండి ఏర్పాటు చేస్తున్న బస్సులు అల్పాహారం భోజనం ఏర్పాట్లు గురించి తెలుసుకోవడం జరిగింది. అదేవిధంగా అనంతరం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు నారు రామేశ్వర్ రెడ్డి యొక్క ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు మండలంలోని మల్లపాలెం, రాచకొండ గ్రామ ఎస్సీ కాలనీ వాసులకు ప్రియతమ ప్రధానమంత్రి, ఎన్ డి ఏ కూటమి ఆధ్వర్యంలో పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించి వారిని దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పర్యటనకు రావలసిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. అదేవిధంగా కాలనీలో ఉన్న సమస్యలు ముఖ్యంగా నీటి సమస్య గురించి గ్రామస్తులు తెలియజేయగా కచ్చితంగా మండల ఉన్నతాధికారులకు వారి సమస్యను తీసుకెళ్తామని భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రజలకు భరోసాను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లాకార్యదర్శి గుండారపు ఈశ్వర్, బిజెపి పార్టీ జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు నక్క యోగేశ్వరరావు ఓ బి సి నియోజకవర్గ నాయకుడు పోసాని శ్రీరాములు మండల ఉపాధ్యక్షుడు బ్రహ్మారెడ్డి , బీజేపీ పార్టీ యువమోర్చ నాయకులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం తో ప్రాణదానం- ముస్లిం యూత్ సొసైటీ



అగ్నిన్యూస్,పెద్దారవీడు(మే1):మండలంలోని మల్లవరం గ్రామానికి చెందిన బెజవాడ. ఎల్లమ్మ అనే మహిళకు గర్భసంచి సమస్య వలన రక్తస్రావం ఎక్కువగా కావడం జరిగి యర్రగొండపాలెం పట్టణ రవీంద్ర ఉదయ్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ బి పాజిటివ్ రక్తం అవసరం పడగా వారి బంధువులు ముస్లిం యూత్ సొసైటీ సొసైటీ అధ్యక్షులు డా. షేక్ ఇస్మాయిల్ సంప్రదించారు. వెంటనే స్పందించిన ఇస్మాయిల్ సొసైటీ సభ్యుడైన గొల్లవిడిపి గ్రామానికి చెందిన వల్లెం. వెంకటచెన్నయ్య చేత బి పాజిటివ్ రక్తం దానం చేయించి ప్రాణదానం చేయించారు.వెంటనే స్పందించి తన వంతు సమాజసేవగా భావించి రక్తదానం చేసిన రక్తదాత వల్లెం. వెంకట చెన్నయ్య ను డా. మన్నే రవీంద్ర అభినందించారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

RK అగ్ని న్యూస్ The Power Of Truth
02 శుక్రవారం , మే 2025

# తాటిపర్తి క్రేజ్ మామూలుగా లేదుగా...!

## - అభిమానుల కేరింతలతో దద్దరిల్లిన ఎర్రగొండపాలెం....!
## - మాస్ డైలాగ్ లతో... కార్యకర్తలలో జోష్ నింపిన... ఎమ్మెల్యే తాటిపర్తి



### అగ్ని న్యూస్, పెద్దారవీడు/యర్రగొండపాలెం (మే 1):

వైష్ణవి గార్డెన్స్ లో జరిగిన కార్యక్రము... రాజకీయ సభా ప్రాంగణం కాదు... బల నిరూపణ కానే కాదు... కేవలం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పుట్టినరోజు వేడుకల కార్యక్రమం.. ఉమ్మడి ప్రకాశం జిల్లా నలుమూలల నుంచి జగనన్న సైనికులు కదం తొక్కడంతో ఎర్రగొండపాలెం లోని వైష్ణవి గార్డెన్స్ కిక్కిరిచిపోయింది. అధికారంలో లేకపోయినా ఎమ్మెల్యేకి ఇష్టం లేకపోయినా...ఆయన పై ఉన్న అభిమానంతో ఎర్రగొండపాలెం నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పుట్టినరోజు వేడుకలను కానీ విని ఎరుగని రీతిలో ఇప్పటివరకు ఏ నాయకుడు పుట్టినరోజు వేడుకలు జరగని రీతిలో అంబరమంటాయి...

వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీ వాళ్ళు... స్మరిస్తూ అయినోళ్లు... నేలతల్లి గొంతు ఎత్తి పల్లెల్లన్నీ పల్లవించి తెలిపినాయి నీకు ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఎర్రగొండపాలెం నియోజకవర్గము ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్  జన్మదిన వేడుకలను ప్రతి గ్రామంలో అట్టహాసంగా నిర్వహించారు. తాటిపర్తి అభిమానులు భారీ ర్యాలీలతో ఎర్రగొండపాలెం హోరెత్తించారు. పుర వీధులన్నీ తాటిపర్తి కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. నియోజకవర్గలోని ప్రతి పల్లెల్లో తాటిపర్తి పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జగనన్న సైనికులు పిలుపు మేరకు తాటిపర్తి చంద్రశేఖర్ అభిమానులు, నియోజకవర్గంలోని ఐదు మండలాల కన్వీనర్లు,జడ్పిటిసిలు, ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు. ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇబ్బందులు పడుతున్న ప్రతి కార్యకర్తకు వచ్చేది స్వర్ణ యుగమే.. అని అధైర్య పడొద్దు ... మనకు అండగా జగనన్న ఉన్నాడని ... గ్రామాలలో వైయస్సార్ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న నాయకులను గుర్తుపెట్టుకోండని, మన ప్రభుత్వం వచ్చినా వెంటనే వారిని బట్టలు విప్పి రోడ్డు మీద నిలబెడతామని.. ఇప్పటికైనా మార్పు తెచ్చుకోనీ ప్రజా సేవ చేయాలని గట్టిగా హెచ్చరించారు. తాడిపత్రి ప్రసంగంతో కార్యకర్తల హర్షద్వారాలతో దద్దరిల్లిన వైష్ణవి గార్డెన్ సభా ప్రాంగణం .









# నేను కాదు మనం.. !

**మొదటి పేజి తరువాయి**

ఎవరు మనల్ని ఇబ్బందులకు గురి చేశారు మిమ్మల్ని ఎవరు ఇబ్బందులు చేపట్టారు గుర్తు చేసుకుని ఉండాలని మన ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే అక్రమాలకు అన్యాయాలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి తగిన గుణపాఠం చెబుదామన్నారు. మనది జగనన్న కుటుంబం అని కుటుంబాన్ని వేరు చేయడానికి ఎవరు ప్రయత్నించిన నమ్మే స్థితిలో ఏ ఒక్కరూ లేరన్నారు. ఆయన చూపిన బాటలోనే మనమందరం ప్రయాణిద్దాం అంటూనే రానున్నది సువర్ణ యుగమని పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన తోడ్పాటు లభిస్తుంది అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ప్రజలతో ఎన్నుకున్న ఏ ఒక్క నాయకులు లేరని ఒక నాయకుడు సీఎం తర్వాత సీఎం అంటూ ప్రతి విషయంలో వేలు పెడుతున్నారని మరో నాయకుడు దత్తపుత్రుడు వలే మారి కాసేపు ఒకల మరోవైపు మరోలా ప్రవర్తిస్తూ, రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారన్నారు. కేవలం సంవత్సర కాలంలోనే ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఇటువంటి ప్రభుత్వాన్ని తాము ఎందుకు ఎన్నుకున్నామంటూ పెదవి వివరిస్తున్నారంటే ప్రస్తుత ప్రభుత్వ పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. మన ప్రభుత్వంలోప్రతి ఒక్కరికి న్యాయం చేకూరుస్తూ కులాలు పార్టీలు మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలను అందజేస్తే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం మాత్రం నీదే కులం నీదే పార్టీ అంటూ విభజించి పాలించిన రీతిలో ప్రభుత్వాన్ని నడుపుతుందన్నారు. ప్రపంచ రాజకీయ చరిత్రలో ఈ విధంగా కులాల కుంపటిని రగల్జేసి మత విద్వేషాలకు తావిచ్చే విధంగా పరిపాలన కొనసాగిస్తూ నిత్యం దోపిడి పరువానికి తరలిపోయిన ఘనత కూటమి ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో ప్రతి కార్యాలయం అవినీతిమయంగా మారిందన్నారు ముడుపులు ఇస్తే ఏ పనైనా చేస్తానంటూ ఓడి గెలిచిన నాయకుడు తన సంచిని తెలిసి పెట్టి దోచుకో దాచుకో నా రీతిలో నియోజకవర్గంలో పరిపాలన చేపడుతున్నారన్నారు. రాజకీయంలో నమ్మిన ఏ కార్యకర్తను ఏ ఒక్కరు మోసం చేయకూడదని కానీ ఆయన పనితీరు వలన నియోజకవర్గంలో మూడు గ్రూపులు ఏర్పాటు అయ్యాయన్నారు. నమ్మి వచ్చిన కార్యకర్తలను మోసం చేయడం అధికార పక్షానికి వెన్నతో పెట్టిన విద్య అన్నారు. అందుకే ఎన్నికల నాడు అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారం చేపట్టిన వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేయాలంటే భయం వేస్తుంది అంటూ ప్రకటనలు చేయడం వారికి మాత్రమే దక్కిందన్నారు. అధికారం కోసం ఎంతకైనా దిగజారుతాం అన్నదానికి నిదర్శనం వారు చెప్పిన మాటలు చేసిన చేష్టలు నిదర్శనంగా మారాయని ఆయన తెలియజేశారు. ఒక మాట చెప్పావంటే ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ప్రయత్నం చేయాలని అలా కాక ఇచ్చిన హామీలను అమలు చేయడానికి తమ వద్ద అక్షయపాత్ర లేదంటూ ప్రకటనలు చేయడం ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలను వంచించడమే అని ఎమ్మెల్యే తెలిపారు. కానీ ఏ ఒక్కరు అధైర్య పడవద్దు అని, రానున్నది సువర్ణ యుగమని జగనన్న అధికారం చేపట్టడం ఖాయమని ఇబ్బందులకు గురి చేసిన ప్రతి ఒక్కరికి చొక్కాలు విప్పి మరి తరిమికొట్టే రోజులు త్వరలోనే ఉన్నాయని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర ప్రజలు ఏనాడో విశ్వస్వతీత కోల్పోయారని ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే సింగిల్ డిజిట్ కూడా కూటమి ప్రభుత్వానికి రాదని, ఇది మాత్రం పక్కా అంటూ ఎమ్మెల్యే అన్నారు. అందుకు కారణం కూడా లేకపోలేదని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే 175 నియోజకవర్గాలలో అనేక కుంభకోణాలకు తెరలేపారన్నారు. మట్టి కుంభకోణం, మద్యం కుంభకోణం ఇసుక కుంభకోణం ఉద్యోగుల నెపంతో అవినీతికి పాల్పడడం రాష్ట్రంలోని ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేయటం ఒకటేమిటి ప్రతి ఒక్క అవినీతి కార్యక్రమాలకు పాల్పడిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికి, నాయకులకు మాత్రమే దక్కిందన్నారు. నేను ప్రశ్నిస్తానంటూ సనాతన ధర్మం పేరిట చెబుతున్న నాయకుడు శాఖలో జరుగుతున్న అవినీతి ఆయనకు కళ్ళకు కనపడలేదాఅంటూ ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకంలో అనేక దారుణాలు జరుగుతున్న విషయం ఆయనకు దృష్టికి ఇంతవరకు రాలేదంటే పరిపాలన ఏ రకంగా కొనసాగుతుందో అర్థం చేసుకోవచ్చన్నారు. కూలీల పేరిట వారి రక్త మాంసాలను సైతం దోచుకుంటున్న ఘనత ఈ ప్రభుత్వానికి మాత్రమే దక్కిందన్నారు. ఇటువంటి ప్రభుత్వాలకు అంతిమ రోజులు దగ్గరపడ్డాయని భవిష్యత్తులో రాష్ట్ర ప్రజలే వారికి తగిన బుద్ధి చెబుతారన్నారు. త్వరలోనే స్థానిక సంస్థలుఎన్నికలు జరగనున్నాయని రాష్ట్ర ప్రజలంతా కసి మీద ఉన్నారని ప్రతి చోట ప్రతి గ్రామంలో ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అవినీతి అరాచక కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని జరగనున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో వైఎస్ఆర్సిపి కి మద్దతు తెలియజేద్దామని పిలుపునిచ్చారు. ఊహించని విధంగా శాసనసభ్యుల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఆయన స్థానిక వైఎస్ఆర్ సెంటర్ లో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీ ఏర్పాటు చేసిన కూడా పాదయాత్రగా ఆయన వేడుకలు ఏర్పాటు చేసిన వైష్ణవి గార్డెన్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఆయన జన్మదిన వేడుకలు సందర్భంగా స్వచ్ఛందంగా వందలాదిమంది ప్రజలు కార్యకర్తలు రక్తదానం లో పాల్గొన్నారు. ఎర్రగొండపాలెం పాలెం నియోజకవర్గానికి చెందిన ఐదు మండలాల నాయకులతో పాటు జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యే తాటిపర్తి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రాజ్యసభ సభ్యులు మాజీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి సైతం జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు అలాగే మే డే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, సర్పంచ్ అరుణబాయి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్ , త్రిపురాంతకం దేవస్థానం చైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు,జిల్లా నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి ,ఉడుముల శ్రీనివాసరెడ్డి ,పెద్దారవీడు నాయకులు చలమారెడ్డి, కృష్ణారెడ్డి, ఆదినారాయణ, దోర్నాల నాయకులు రమణారెడ్డి,నజీర్,యల్లేష్ యాదవ్ , త్రిపురాంతకం నాయకులు ఆళ్ల ఆంజనేయ రెడ్డి లతో పాటు ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.










ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)